శ్రీవారి సేవలో ప్రముఖులు



సమంత

తిరుమల : శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు సేవించుకున్నారు. వీరిలో కర్ణాటక మంత్రి రేవణ్ణ, ఎంపీ ఎస్.సెల్వాంగన భర్తి, సినీ నటులు సమంత, ఖయ్యుద్ లోహర్, శుభం చిత్ర బృందం, సమర్థనం ట్రస్ట్ ఫౌండర్ మహేష్ ఉన్నారు.

లీగల్ సెల్ కమిటీ చైర్మన్‌గా సునీల్ కుమార్



తిరుపతి లీగల్ : ఇండియన్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ సెల్ అనుబంధ తిరుపతి జిల్లా లీగల్ సెల్ కమిటీ చైర్మన్‌గా న్యాయవాది ఎన్ఎన్ సునీల్ కుమార్ ఎంపికయ్యారు. తిరుపతిలోని ఆ సంస్థ కార్యాలయంలో శనివారం కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ చైర్మన్లను ఎంపిక చేశారు. తిరుపతి జిల్లా లీగల్ సెల్ చైర్మన్‌గా ఎస్ఎన్ సునీల్ కుమార్, మహిళా లీగల్ సెల్ చైర్మన్‌గా మహిళా న్యాయవాది జి.రమణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇండియన్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కాణిపాకం మురళీ మాట్లాడుతూ ప్రజల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడానికి తమ సంస్థ న్యాయ సలహాదారులు కృషి చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో కమిటీ జనరల్ సెక్రటరీ ఎం.హరిబాబు, జిల్లా అధ్యక్షుడు మునిరెడ్డి, నగర అధ్యక్షుడు ఎస్.దేవిప్రసాద్, ఉపాధ్యక్షుడు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

బాల్య వివాహానికి చెక్

చంద్రగిరి : మండలంలోని ఐతేపల్లిలో జరుగుతున్న బాల్య వివాహానికి అధికారులు చెక్‌పెట్టారు. 17ఏళ్ల ముస్లిం బాలికకు పలమనేరుకు చెందిన 20ఏళ్ల బాలుడితో శనివారం మధ్యాహ్నం పెళ్లి చేసేందుకు ముహూర్తం నిర్ణయించారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న అధికారులు బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో వారు పెళ్లి పనులు విరమించుకున్నారు.

రంగులేస్తే ఏమొస్తుంది..
అభివృద్ధి చేయండి సారూ!

- తుడా బెంచీలకు పసుపు రంగులొద్దని అడ్డగింపు
- అభివృద్ధి పనులు చేయాలన్న ఉప్పరపల్లి వాసులు
- అదే బెంచీలకు బులుగు రంగు కొట్టి జై భీమ్ అని రాసుకున్న గ్రామస్తులు
- తోక ముడిచిన టీడీపీ అల్లరిమూకలు
- 10 మందిపై అక్రమ కేసులకు యత్నం



గ్రామంలో ఏర్పాటు చేసిన తుడా బెంచీలు

పాకాల: 'సారూ.. బెంచీలకు ఇష్టమొచ్చిన రంగులద్దితే ఏమొస్తుంది.. గ్రామంలో సవాలక్ష సమస్యలున్నాయి. ముందు వాటికి పరిష్కారం చూపండి' అంటూ మండలంలోని ఉప్పరపల్లి వాసులు అధికారులకు ఎదురుతిరిగారు. రెండు రోజుల క్రితం గ్రామ కార్యదర్శి తుడా నిధులో వేసిన బెంచీలకు పసుపు రంగులు కొట్టేందుకు గ్రామానికి వెళ్లారు. రంగులద్దేటందుకు ప్రయత్నించగా.. గ్రామస్తులు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. గ్రామంలో దారి సమస్య ఉందని, మురికి కాలవలు శుభ్రం చేయలేదని, పారిశుద్ధ్య అధ్వాన్నంగా ఉందని సదరు పంచాయతీ కార్యదర్శికి సమస్యలు ఏకరువు పెట్టారు. అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. దీంతో చేసేది లేక అక్కడి నుంచి పంచాయతీ కార్యదర్శి మొహం చాటేశారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు ఎలాగైన ఆ గ్రామంలో బెంచీలకు పసుపు రంగులు వేయాలని ప్రణాళిక రచించారు. దీన్ని పసిగట్టిన గ్రామస్తులు తామే సొంతంగా బులుగు రంగు తెచ్చుకుని బెంచీలకు అద్ది.. జై భీమ్ అని రాసి తమ విజ్ఞతను చాటుకున్నారు.

అక్రమ కేసులకు యత్నం

బెంచీలను తాకే ధైర్యం లేక అధికార మదంతో కొందరు టీడీపీ అల్లరిమూకలు రెచ్చిపోయాయి. పోలీసులను అడ్డుపెట్టుకుని చెలరేగిపోయాయి. గ్రామానికి చెందిన పది మంది యువకుల పేర్లు రాసుకుని 'మీపై అక్రమ కేసులు బనాయిస్తాం' అని బెదిరించినట్లు సమాచారం. అసలు ఈ విషయంలో పోలీసులు ఎందుకు అత్యుత్సాహం చూపుతున్నారో అర్థం కాని పరిస్థితి. స్థానిక గ్రామానికి చెందిన యువతను పోలీస్‌స్టేషన్‌కి పిలిపించి విచారించినట్లు సమాచారం.

రియల్ ఎస్టేట్ వ్యాపారిపై కత్తితో దాడి



రుయాలో చికిత్స పొందుతున్న సురేష్ రెడ్డి

తిరుపతి క్రైం : తిరుపతి నగరం చింతలచేనులో శనివారం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై కత్తితో దాడి చేశారు. ఈస్ట్ పోలీసుల కథనం మేరకు.. చింతలచేనులో ఉంటున్న సురేష్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ప్రసాద్‌ను అతను దూషించాడు. దీంతో కక్ష పెంచుకున్న ప్రసాద్ సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. ఈ క్రమంలో శనివారం అదును చూసి కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సురేష్ రెడ్డిని స్థానికులు రుయా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

విదేశీ పర్యటనకు కమిషనర్ మౌర్య

తిరుపతి తుడా : కార్పొరేషన్ కమిషనర్ మౌర్య రేపటి నుంచి విదేశీ పర్యటన నిమిత్తం సెలవుపై వెళ్లనున్నారు. ఈనెల 30వ తేదీ వరకు ఆమె సెలవులోనే ఉండనున్నారు. ఈక్రమంలో ఇన్చార్జి కమిషనర్ బాధ్యతలను డిప్యూటీ కమిషనర్ అమరయ్యకు అప్పగిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

'చింతా' వ్యాఖ్యలు అనుచితం

తిరుపతి సిటీ : బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌పై కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ చేసిన వ్యాఖ్యలు అనుచితమని బీఎస్పీ నేతలు మండిపడ్డారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ చింతా మోహన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గౌతమ్ కుమార్, గుర్రప్ప, వేణుగోపాల్‌రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుల అరెస్ట్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఏవీ రమణ

వెంకటగిరి రూరల్: పట్టణంలో మట్కా నిర్వాహకులను స్థానిక ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకున్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలను సీఐ ఏవీ రమణ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు మట్కాపై ఆశజూపి, అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ రూ.10 కటితే లాటరీ రూ.800 వస్తుందని మభ్యపెట్టి దోచుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో ఆటో డ్రైవర్లు, కూలీలు అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వెంకటగిరి ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పట్టణానికి చెందిన 8 మంది మట్కా నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.26,200 నగదు, 51 స్లిప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.

సిఫారసు లేఖలతో వచ్చి వెనుదిరుగుతున్న భక్తులు

తిరుమల : వేసవి సెలవులు మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుండడం, భక్తుల రద్దీ తిరుమలకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రెస్, ఇతర ప్రభుత్వ విభాగాల సిఫారసు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై టీటీడీ స్పష్టత ఇవ్వకపోవడంతో భక్తులు సుదూర ప్రాంతాల నుంచి తిరుమలకు చేరుకుని అదనపు ఈవో కార్యాలయానికి వచ్చిన భక్తులు సిఫారసు లేఖలు స్వీకరించడం లేదని తెలుసుకుని వెనుదిరుగుతున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం టీటీడీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 15 నుంచి మూడు నెలలపాటు సిఫారసు లేఖలను స్వీకరించరు. స్వయంగా వచ్చే వీఐపీ ప్రొటోకాల్ పరిధిలోని భక్తులకు మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలను కల్పిస్తారు.

ఆమేరకు టీటీడీ అధికారులు ముందుగానే ప్రకటిస్తారు. అయితే ఈనెల 15 నుంచి చాలావరకు సిఫారసు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదు. దీనిపై స్పష్టత ఇవ్వకపోవడంతో భక్తులు ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత అధికారులు అధికారిక సమాచారాన్ని విడుదల చేయాలని భక్తులు కోరుతున్నారు.

21న కలెక్టరేట్ ఎదుట ధర్నా



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

తిరుపతి కల్చరల్ : సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టనున్న సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా అధ్యక్షుడు ఆర్.హరికృష్ణ తెలిపారు. శనివారం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ తిరుపతి కన్వీనర్ లోకేష్, పీఓ డబ్ల్యూ కన్వీనర్ అరుణ, ధనశేఖర్,లక్ష్మి పాల్గొన్నారు.

ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లల్లో 25 శాతం ఉచిత సీట్లు

- 28 నుంచి మే 15 వరకు దరఖాస్తుకు గడువు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం ప్రకారం 2025–26 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో కేవీఎన్.కుమార్ తెలిపారు. అనాథ, హెచ్ఐవీ బాధిత, దివ్యాంగ పిల్లలకు 5 శాతం, ఎస్సీకి 10, ఎస్టీకి 4, బీసీ, మైనారిటీ, ఓసీలకు 6 శాతం రిజర్వేషన్ ఉంటుందని వెల్లడించారు. వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.2 లక్షలు, పట్టణాల్లో రూ.1.4 లక్షల లోపు ఉన్న వారు అర్హులని తెలిపారు. అర్హత గల తల్లిదండ్రులు ఈ నెల 26 నుంచి మే 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఐఐటీ, జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య విజయ ఢంకా



జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థ ఏజీఎం, డీన్‌లు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఐఐటీ–జేఈఈ మెయిన్స్ రెండో విడత పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు వివిధ కేటగిరిల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారని ఆ విద్యాసంస్థ ఏజీఎం బీవీ.ప్రసాద్ తెలిపారు. ఈ ఫలితాల్లో పీ.కృష్ణవంశీ 331వ ర్యాంకు, ఈ.జశ్వంతి 458, సీ.ద్వారక్ 723, ఎంజీ.సూర్య 818, బీఏ.రెడ్డి 1000, బీ.అన్విత్ 1,214, ఎం.మునికృష్ణ 1,329, సి.సహస్త 1,742, కె.అభిరామ్ 1,885, కె.సతీష్ 1,968, ఓ.మోక్షిత్ 2,622, సి.వరుణ్‌తేజ 3,642, కె.మంజునాథమహర్షి 5,001, వి.నిఖిలేశ్వర్ రెడ్డి 5,268, ఎం.హర్షిణి 5,315, వి.హర్షిత బ్రెట్టి 5,361, యు.ఉజ్వల్ సాయిరెడ్డి 5,527వ ర్యాంకులు సాధించారని తెలిపారు. అలాగే వీరితో పాటు సుమారు 85మందికిపైగా విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించే అర్హత పొందారని తెలిపారు. అలాగే తమ విద్యార్థులు 450మందికిపైగా మే 18వ తేదీన ఎన్‌టీఏ నిర్వహించనున్న ఐఐటీ–జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. అనంతరం ప్రతిభకనబరిచిన విద్యార్థులను ఆ విద్యాసంస్థ డీన్‌లు కేఎల్‌జీ.ప్రసాద్, రామమోహనరావు, శ్రీనివాసరాజులు అభినందించారు.

బీడు భూములకు పరిహారం ఇవ్వలేం

చిల్లకూరు: బీడు భూములకు పరిహారం ఇవ్వలేమని కలెక్టర్ వెంకటేశ్వర్ తేల్చిచెప్పారు. గూడూరు పర్యటనలో భాగంగా ఆయన్ను కలసిన తమ్మినపట్నం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. తీర ప్రాంతంలోని తమ్మినపట్నం రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేసే క్రిస్ సిటీ కోసం సేకరించిన భూముల పరిహార విషయమై ప్రస్తావించగా బీడు భూములకు పరిహారం ఇవ్వలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ క్రిస్ సిటీ కోసం సేకరించిన భూముల్లో సుమారు 215 ఎకరాల వరకు బీడు భూములు ఉండగా వాటిలో 165 ఎకరాల వరకు తమ్మినపట్నం వారి అధీనంలో ఉండి గతంలో సాగులో ఉండే భూములేనని చెప్పారు. కోవిడ్ సమయం నుంచి వాటిని సాగు చేయక పోవడంతో అవి బీడు భూములుగా ఉండి పోయాయని చెప్పారు. వీటిని సాగు చేసుకుంటున్న వారందరికీ పరిహారం ఇవ్వాలని కలెక్టర్‌కు సూచించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. బీడు భూములకు పరిహారం ఇవ్వలేమని తేల్చిచెప్పారు. అనంతరం ఆయన క్రిస్ సిటీ ఏర్పాటు చేసే తీగపాళెం వద్దకు చేరుకుని అక్కడ అధికారులు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీన, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

హక్కుల సాధనే లక్ష్యం



మాట్లాడుతున్న ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్‌రావు

తిరుపతి కల్చరల్: బీసీల హక్కుల సాధనే లక్ష్యంగా జూన్ 6న తిరుపతిలో భారీ స్థాయిలో బీసీల ఆత్మీయ సభ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. శనివారం తిరుపతిలోని ఓ ప్రయివేటు హోటల్‌లో బీసీ ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీల పట్ల పాలకులు అవలంభిస్తున్న వివక్షత, నిర్లక్ష్య వైఖరిపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి చూపుతూ దగా చేస్తున్నాయని మండిపడ్డారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగరాజగౌడ్, దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘం నేత ఆల్మెన్‌రాజు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతికుమార్, నాయకులు నంజుండప్ప, రెడ్డెప్ప, జెల్లి మధుసూదన్, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.స్రవంతి, జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీధర్స్ అకాడమీ విజయకేతనం



ఎం.మహేష్, ఎస్.వంశీకృష్ణారెడ్డి, టి.హరజిత్, నిఖిలేశ్వర్‌రెడ్డి, ఈ.మంజుశ్రీ, పి.మహమ్మద్ అబుతాలిబ్

తిరుపతి ఎడ్యుకేషన్ : ఐఐటీ–జేఈఈ మెయిన్స్ రెండో విడత పరీక్షా ఫలితాల్లో తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డులోని శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆ అకాడమీ చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. ఈ ఫలితాల్లో వివిధ కేటగిరిల్లో ఎం.మహేష్ 298వ ర్యాంకు, ఎస్.వంశీ కృష్ణారెడ్డి 756(వీడబ్ల్యూ ఎస్‌లో ర్యాంక్–98), టి.హరజిత్ 1,477, నిఖిలేశ్వర్‌రెడ్డి 4,260, ఈ.మంజుశ్రీ 6,103, పి.మహమ్మద్ అబుతాలిబ్ 7,843, ఎస్.మహమ్మద్ ఇమ్రాన్ 8,240, డి.పోషిత 15,891వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు మెయిన్స్‌కు హాజరైన తమ విద్యార్థులు 108 మందిలో 42 మంది అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో అదుర్స్



ఎం.భానుచరణ్‌రెడ్డి, 158వ ర్యాంకు · డి.మణిదీప్‌రెడ్డి, 274వ ర్యాంకు · కె.నిఖిల్, 386వ ర్యాంకు · బీవీ.ధనుష్, 466వ ర్యాంకు · జిహిమేష్‌రాఘవచంద్ర, 502వ ర్యాంకు



ఎల్.కార్తిక్, 1072వ ర్యాంకు · కె.యశ్విత, 1535వ ర్యాంకు · పి.కృష్ణవంశీ, 331వ ర్యాంకు · ఈ.జశ్వంతి, 458వ ర్యాంకు · సి.ద్వారక్, 723వ ర్యాంకు

తిరుపతి ఎడ్యుకేషన్ : జేఈఈ మెయిన్స్ రెండో విడత ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తిరుపతి జిల్లా విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ స్కోరు సాధించి ప్రతిభ చాటారు. జిల్లాలోని వివిధ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులు వివిధ కేటగిరిల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో ఎం.భానుచరణ్‌రెడ్డి 99.993 పర్సంటైల్ స్కోరు సాధించి జాతీయ స్థాయిలో 158వ ర్యాంకు సాధించాడు. అలాగే డీ.మణిదీప్‌రెడ్డి 99.98 పర్సంటైల్ స్కోరుతో 274వ ర్యాంకు, పీ.కృష్ణవంశి 331, కే.నిఖిల్ 99.98 పర్సంటైల్ స్కోరుతో 386వ ర్యాంకు, ఈ.జశ్వంతి 458, బీవీ.ధనుష్ 99.97 పర్సంటైల్ స్కోరుతో 466 వర్యాంకు, జీ.హిమేష్‌రాఘవచంద్ర 99.97 పర్సంటైల్ స్కోరుతో 502వ ర్యాంకు, సీ.ద్వారక్ 723, ఎంజీ.సూర్య 818, బీఏ.రెడ్డి 1000, ఎల్.కార్తిక్ 99.93 పర్సంటైల్ స్కోరుతో 1,072వ ర్యాంకు సాధించారు. అలాగే ఓపెన్ కేటగిరి బాలికల విభాగంలో కే.యశ్విత 99.90 పర్సంటైల్ స్కోరుతో జాతీయ స్థాయిలో 1,535వ ర్యాంకు సాధించి గ్రేటర్ రాయలసీమలో మొదటి స్థానంలో నిలిచింది. వీరితో పాటు ఇంకా పలువురు విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించి ఐఐటీ–జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు.

క్లుప్తంగా

ప్రాణం పోసిన 'మారుతి'


కోలుకున్న బాలికతో వైద్యబృందం

తిరుపతి తుడా : తిరుచానూరు పాడిపేటకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని ప్రమాదవశాత్తు 3వ అంతస్తు నుంచి కిందపడి తీవ్ర గాయాలతో తమ ఆస్పత్రికి తీసుకువచ్చినట్లు మారుతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ మారుతీ కృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అత్యంత అనుభవజ్ఞులైన తమ డాక్టర్లు సుమారు 30 రోజులపాటు బాలికకు చికిత్స అందించి ప్రాణం పోశారని వెల్లడించారు. ఈ క్రమంలో శనివార డిశ్చార్జ్ చేసినట్లు వివరించారు.

సర్వోత్తమరావు సేవలు మరువలేం


సర్వోత్తమరావును సత్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి సిటీ : ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖ ఆచార్యులుగా ఉద్యోగ విరమణ పొంది 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కె.సర్వోత్తమరావును శనివారం ఘనంగా సత్కరించారు. వీసీ అప్పారావు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అధ్యాపకులుగా యూనివర్సిటీకి సర్వోత్తమరావు అందించిన సేవలు మరువలేమని కొనియాడారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, మాజీ వీసీ ప్రొఫెసర్ మురళి, విశ్వశ్రీ సాహిత్య సమాఖ్య అధ్యక్షుడు ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

సేవలకు ప్రశంస


మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో ప్రణీత్

తిరుపతి రూరల్ : ప్రణీత్ ఫౌండేషన్ సేవలను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసించారు. శనివారం ఎడిఫై స్కూల్స్ డైరెక్టర్, ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రణీత్ మర్యాదపూర్వకంగా వెంకయ్యనాయుడుని కలిశారు. ఈ సందర్భంగా పేదలకు మార్చురీ అంబులెన్స్ సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు.

రుయాలో..



చంద్రగిరిలో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు



ఈ-వేస్ట్‌ను డిపాజిట్ చేస్తున్న కమిషనర్ మౌర్య



పాకాలలో..



స్వచ్ఛత.. బాధ్యత

స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి చేద్దాం.. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అడుగేద్దాం అంటూ తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారులు పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ దివస్‌లో భాగంగా పలు ప్రాంతాలు, కార్యాలయాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ-వేస్ట్‌ను సేకరించి ప్రత్యేక కౌంటర్లకు తరలించారు. విద్యార్థులు, ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

– తిరుపతి అర్బన్/ తిరుపతి తుడా/ తిరుపతి సిటీ/ తిరుపతి కల్చరల్/ తిరుపతి రూరల్/ చంద్రగిరి/ పాకాల/ భాకరాపేట



మాట్లాడుతున్న డీఆర్‌ఓ నరసింహులు, హాజరైన కలెక్టరేట్ ఉద్యోగులు


రామచంద్రాపురంలో..


తిరుపతి బస్టాండ్‌లో..


ప్రకాశం పార్క్‌లో..


ఎస్వీయూలో..


ఎస్పీడబ్ల్యూలో..


చిన్నగొట్టిగల్లులో ..

కూటమి మోసం.. మనదే ఉద్యమం

- వైఎస్సార్‌సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి
- పార్టీ యువజన విభాగం నగర కమిటీ నియామకం


నగర యూత్ కమిటీతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : కూటమి మోసాలపై ముందుగా తిరుపతి నుంచే ఉద్యమం చేపట్టామని వైఎస్సార్‌సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పద్మావతిపురంలోని పార్టీ కార్యాలయం వద్ద నగర యువజన విభాగం అధ్యక్షుడు దినేష్‌రాయల్ నేతృత్వంలో కమిటీ నియామకం చేపట్టారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీలలో యువతదే కీలకపాత్ర అన్నారు. అధికారంలో లేకపోయినా వైఎస్సార్‌సీపీ, భూమన కుటుంబంపై అభిమానంతో పెద్దసంఖ్యలో యువత రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తలకు చిన్నపాటి సమస్య వచ్చినా అండగా ఉంటామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వ మోసాలను, అరాచకాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటాలు తిరుపతి నుంచే ప్రారంభమయ్యాయని తెలిపారు. విద్యుత్ బిల్లుల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు ఉచిత బస్సు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసింది మనమే అన్న విషయాన్ని సగర్వంగా చెబుతున్నానన్నారు. పార్టీ నగర అధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ భూమన కుటుంబంతో కలిసి పనిచేయడం గొప్ప వరమని తెలిపారు. దినేష్ రాయల్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు లభిస్తుందనడానికి తానే నిదర్శనమని వివరించారు. అనంతరం భూమన అభినయ్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ ముస్లిం మైనార్టీ జోనల్ ఇన్‌చార్జి సయ్యద్‌షఫీ అహ్మద్‌ఖాద్రీ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు తలారి రాజేంద్ర, పార్టీ సీనియర్ నాయకులు సాకం ప్రభాకర్, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉదయ్‌వంశీ, దినేష్‌రాయల్, షేక్ ఇమ్రాన్ బాషా, మార్కెట్ వంశీ, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్లు మహ్మద్ ఖాసీమ్‌బాష, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, నాయకులు మద్దాలి శేఖర్, అనీల్‌రెడ్డి, సుబ్బు, స్వరూప్, కోటి పాల్గొన్నారు.

నోటీస్ బోర్డు

- తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఉదయం 10 గంటలకు ఉగాది పురస్కారాల గ్రహీతలకు అభినందన సభ.
- సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా వైకుంఠపురం ఆర్చి వద్ద ఉదయం 7 గంటలకు అన్నదానం.
- జగన్మాత చర్చిలో ఉదయం 9 గంటలకు పవిత్ర ఆదివారం.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభోత్సవంలో అధికారులు

పాకాల : మండలంలోని మద్దినాయనపల్లె సబ్‌స్టేషన్‌లో 5 మెగా వాట్స్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు ఏఈ హరిప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం రూ.1.09కోట్ల వ్యయంతో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి ఈఈ చిన్నరెడ్డెప్పరెడ్డి, ఈఈ రవికుమార్, పాకాల డీఈ జీవన్‌కుమార్‌రెడ్డి,డీఈ నాగరాజు, ఏఈలు పూర్ణచంద్ర, మోహన్, లైన్‌మెన్లు చంద్రబాబు, మన్సూర్‌ఆలీ పాల్గొన్నారు.

ఘనంగా 'ఎస్‌జీఎస్' వార్షికోత్సవం


బహుమతులను అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

తిరుపతి సిటీ : ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల 56వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1992–95 బ్యాచ్ పూర్వ విద్యార్థి పురుషోత్తమ నాయుడు జ్ఞాపకార్థం స్నేహితులు గోపీనాథ్ రెడ్డి, ఎమ్‌సీ రెడ్డెప్ప, లక్ష్మీపతి, జితేంద్ర, శ్రీదర్, కోటీశ్వరయ్య ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్‌రెడ్డి, టీటీడీ మాజీ డీఈఓ నాగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ అధికారిపై ఫిర్యాదు

తిరుపతి అర్బన్ : సూళ్లూరుపేట బీసీ బాలిక హాస్టల్ వార్డెన్‌పై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నాయుడుపేట డివిజన్ బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి కృష్ణయ్యపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు కలెక్టరేట్‌లో ఏఓ భారతికి వినతిపత్రం అందించారు. కాగా, దీనిపై ఇప్పటికే బాధిత వార్డెన్ సైతం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

'ఎమ్ఎస్‌డబ్ల్యూ' కొనసాగింపునకు వినతి

తిరుపతి సిటీ : ఎస్వీయూలో మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎమ్ఎస్‌డబ్ల్యూ)కోర్సును కొనసాగించాలని, ప్రొఫెషనల్ సోషల్ వర్క్ అసోసియేషన్ నేతలు కోరారు. శనివారం ఈ మేరకు వీసీ అప్పారావుకు వినతిపత్రం అందించారు. అసోసియేషన్ ప్రతినిధులు వెంకట సుబ్బారెడ్డి, మహేంద్ర, వెంకటేష్ పాల్గొన్నారు.

'జేఈఈ'లో అమరావతి అకాడమీ ప్రతిభ

తిరుపతి ఎడ్యుకేషన్ : జేఈఈ మెయిన్ రెండో విడత ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అమరావతి ఐఐటీ-జేఈఈ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ చాటినట్లు సంస్థ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. వివిధ కేటగిరిలో వి.కేయుష్‌సాయి 1072, బి.అరుణ్‌కుమార్‌రెడ్డి 1082 (ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 82వ ర్యాంకు), టి.వంశీకృష్ణ 1748, కె.సాయిసంతోష్ 3172, వై.మనీష్ 3852, ఎం.సాయినికిత 4233, జి.లికితాహాసిని 4467, జి.లక్ష్మీమాధురి 5192, పి.రుతిక్ 5453, టి.మానస్ కుమార్ 5569, టి.నీరజ్ 5811, వి.కార్తిక్‌సాయితేజ 5887, డి.ఈశ్వర్‌రెడ్డి 6144, జి.లాష్య 6291, కె.విజయరామిరెడ్డి 7247, ఎ.రోహన్‌తేజ 9615వ ర్యాంకుతో పాటు పలువురు విద్యార్థులు అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.

నారాయణ ప్రభంజనం


విద్యార్థులతో డీజీఎం కొండలరావు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఐఐటీ-జేఈఈ మెయిన్ రెండో విడతలో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఎం.భానుచరణ్‌రెడ్డి జాతీయ స్థాయిలో 158వ ర్యాంకు (ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో జాతీయ స్థాయిలో 7వ ర్యాంకు) సాధించాడు. అలాగే డి.మణిదీప్‌రెడ్డి 274, కె.నిఖిల్ 386, టీవి.ధనుష్ 466 (ఓబీసీ కేటగిరిలో 66వ ర్యాంకు), జి.హిమేష్‌రాఘవచంద్ర 502 (ఓబీసీ కేటగిరిలో 70వ ర్యాంకు), ఎల్.కార్తీక్ 1072, కె.యశ్విత 1535, బాలాజీ సాయిచరణ్ 1654, గగనాదిత్యరెడ్డి 2126వ ర్యాంకులు సాధించారు. అలాగే తమ విద్యార్థులు 500మందికిపైగా జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించినట్లు డీజీఎం కొండలరావు తెలిపారు.

అశ్వమేధ ప్రతిభ


ఉత్తమ ర్యాంకులు సాధించిన అశ్వమేధ విద్యార్థులు

జేఈఈ మెయిన్స్ రెండో విడతలో అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ చాటినట్లు కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, టీఎం.గోవర్ధన్ తెలిపారు. పి.నిఖిల్ 243, కె.యశశ్రీ 3089, ఎం.మోనిష 3110, వి.సిద్ధార్థ 4113, సీవీ రేవంత్ 4600, జి.వెంకట్‌రెడ్డి 6624వ ర్యాంకులు సాధించారని వెల్లడించారు. పరీక్షకు హాజరైన తమ విద్యార్థులు 40మందిలో 18మందికి పైగా అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారని పేర్కొన్నారు.

ఎడిఫై, సంస్కృతి విద్యార్థుల సత్తా




జగదీష్‌రెడ్డి, తేజేష్, గిరీష్

తిరుపతి రూరల్ : జేఈఈ మెయిన్స్‌లో ఎడిఫై, సంస్కృతి కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు సంస్థల డైరెక్టర్ ప్రణీత్ తెలిపారు. డి.జగదీశ్‌రెడ్డి99.80, బి.తేజేష్ 99.29, బి.గిరీష్ రెడ్డి 99.02 పర్సంటేజ్ సాధించారన్నారు. 30 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాధించారన్నారు.

శశి విద్యాసంస్థల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

తిరుపతి సిటీ : తిరుపతి రూరల్ మండలం తనపల్లెలోని శశి విద్యాసంస్థల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 23మందికిపైగా అడ్వాన్స్‌డ్ పరీక్షలకు అర్హత సాధించడం గర్వకారణమని సంస్థ సీఈఓ ఎమ్‌వీజీ ప్రసాద్ తెలిపారు. ఆర్ షణ్ముగ సాయిరెడ్డి 99.33, కే చరణ్ దీప్ 97.88, సి ప్రణయ్ 97.38, అఖిల్ 96.02, మునిశేఖర్ 96.01 పర్సంటైల్ సాధించారని తెలిపారు. డీన్ హరినాథ్‌రెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జి రామారావు అభినందించారు.